## పోలింగ్ కేంద్రాల్లో దివ్యాంగులకు వీల్ చైర్లు

మహబూబాబాద్, నవంబర్ 14 : జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో దివ్యాంగుల కోసం వీల్‌చైర్లను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కే శశాంక తెలిపారు. మంగళవారం ఆయన కలెక్టరేట్‌లో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి వరలక్ష్మి, సీడీపీలు, సంబంధిత అధికారులతో సమీక్షించారు. మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గాల్లో 539 పోలింగ్ కేంద్రాలున్నాయని, వీటిలో దివ్యాంగులు, వయోవృద్ధులకు వీల్‌చైర్లను ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. ముందుగా పోలింగ్ కేంద్రాల్లో వీల్ చైర్లతో ట్రయల్ రన్ నిర్వహించాలని చెప్పారు. ఈ సమీక్షలో అధికారులు, తహసీల్దార్ అశోక్, సీడీపీవోలు శిరీష, డెబోరా పాల్గొన్నారు.

## ఉత్తమ ఫలితాలకు ముందస్తు ప్రణాళిక

మహబూబాబాద్, నవంబర్ 14 : పదో తరగతిలో ఉత్తమ ఫలితాల సాధనకు ముందస్తు ప్రణాళిక అవసరమని జిల్లా కలెక్టర్ కే శశాంక అన్నారు. మంగళవారం ఆయన కలెక్టరేట్‌లో పదో తరగతి పరీక్ష ఫలితాలపై గురుకులాల ప్రిన్సిపాల్స్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గత ఫలితాలను దృష్టిలో పెట్టుకుని ప్రస్తుతం చేపడుతున్న ప్రణాళికలో మార్పులు చేయాలని సూచించారు. అందుకు కావాల్సిన మార్గాలను అన్వేషించాలన్నారు. ప్రణాళిక లేనిదే లక్ష్యాలు సాధించడం సాధ్యం కాదన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు, ఉపాధ్యాయులను అభినందించడంతో పాటు సన్మానిస్తామన్నారు. ఈ సమీక్షలో గిరిజన సంక్షేమ ఉపసంచాలకుడు ఎర్రయ్య, జిల్లా మైనార్టీ అధికారి శ్రీనివాస్, జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు, గిరిజన సంక్షేమ శాఖ ఆర్‌సీవో రాజ్యలక్ష్మి, సోషల్ వెల్ఫేర్ జయలక్ష్మి, జ్యోతిరావు పూలే పాఠశాలల ఆర్‌సీవో అనిత, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# కలిసికట్టుగా పనిచేయాలి

- ఎమ్మెల్యే రెడ్యానాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి
- ఎంపీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత



పెరుమాండ్లసంకీస గ్రామంలో మాట్లాడుతున్న ఎంపీ కవిత

డోర్నకల్, నవంబర్ 14 : తెలంగాణ రాష్ట్రంలో ఆంజనేయుడి గుడి లేని ఊరు, సీఎం కేసీఆర్ సంక్షేమ పథకం అందని ఇల్లు లేదని ఎంపీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత అన్నారు. మంగళవారం ఆమె డోర్నకల్ మండలంలోని ఉయ్యాలవాడ, చిల్కోడు, పెరుమాండ్ల సంకీస గ్రామాల్లో బీఆర్ఎస్ కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి, దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ తొమ్మిదిన్నరేళ్ల పాలనలో ప్రతి ఇంటికీ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందాయన్నారు. రైతుబంధు, రైతుబీమా, కల్యాణలక్ష్మి, కేసీఆర్ కిట్టు, ఆసరా పింఛన్ వంటి కేవలం తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే అమలు చేస్తున్నారని, దేశంలో ఏ రాష్ట్రంలో లేవన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించినట్లుగా అధికారంలోకి రాగానే మహిళలకు రూ.400 గ్యాస్ సిలిండరు , సౌభాగ్యలక్ష్మి పథకం ద్వారా రూ.3 వేలు, కోటిమంది తెల్లరేషన్ కార్డుదారులకు సన్నబియ్యం పంపిణీతోపాటు రూ.5 లక్షల ప్రమాద బీమా ఇవ్వనున్నట్లు తెలిపారు. గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే రెడ్యానాయక్ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించాలన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు జలాలు మారుమూల పల్లెల్లోకి రావడంతో ధాన్యం దండిగా పండుతుందన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలు సమన్వయంగా పని చేసి, రెడ్యానాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. 21వ తేదీన కురవి మండలంలో సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాదను లక్షమంది నిర్వహిస్తామన్నారు. సీఎం కేసీఆర్ తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చడంతో రాష్ట్రంలో 3880 మంది కొత్తగా సర్పంచ్‌లు కాగా, 30,000 మంది వార్డు సభ్యులైనట్లు వివరించారు. మ్యానిఫెస్టోలోని అంశాలను గడపగడపకూ వివరించాలన్నారు. కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే రెడ్యానాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ధరంసోత్ బాలూనాయక్, పార్టీ మండల అధ్యక్షుడు నున్న రమణ, జడ్పీటీసీ పొడిశెట్టి కమలారామనాథం, వైస్ ఎంపీపీ తుమ్మ వెంకట్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ గొర్ల సత్తిరెడ్డి, మాజీ పీఏసీఎస్ చైర్మన్ రాయల వెంకటేశ్వర్లు, పీఏసీఎస్ డైరెక్టర్ రామారావు, గ్రామ అధ్యక్షుడు పఠాన్‌జమాల్, నాయకులు కొర్ని సంతోశ్, తేజావత్ రాజూనాయక్, వెంకన్న, అమరేందర్, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన దొరసాని సీతక్క

- నేను పోటీలో ఉంటే ఇంత అక్కసా..?
- ఛత్తీస్‌గఢ్‌లో వేల కోట్లు దోచుకొని 30 నియోజకవర్గాల్లో డబ్బులు పంపిణీ
- ప్రజలు ఆదరాభిమానాలే గెలిపిస్తాయి
- ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి నాగజ్యోతి

పత్తిపల్లి గ్రామంలో మాట్లాడుతున్న రెడ్‌కో చైర్మన్ సతీశ్‌రెడ్డి, పక్కన బీఆర్ఎస్ అభ్యర్థి



ములుగురూరల్, నవంబర్14 : ములుగు ఎమ్మెల్యే సీతక్క నిజమైన ఆదివాసీ బిడ్డ కాదని, ఆమె గిరిజన దొరసానిగా మారిందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి అన్నారు. మంగళవారం మండల ఎన్నికల ఇన్‌చార్జి, రెడ్కో చైర్మన్ సతీశ్‌రెడ్డితో కలిసి నాగజ్యోతి చింతలపల్లి, పొట్లాపూర్, పత్తిపల్లి, చింతకుంట, కొడిశలకుంట, చిన్నగుంటూరుపల్లి, పులిగుండం, జగ్గన్నపేట, సారంగపల్లి, భాగ్యతండా, జీవంతరావుపల్లి, మహారాజ్‌పల్లి, బండారుపల్లి, అన్నంపల్లి, దేవగిరిపట్నం గ్రామాల్లో రాత్రి వరకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఛత్తీస్‌గఢ్‌లో వేల కోట్ల కాంట్రాక్టులు చేసి అక్కడి డబ్బును తెలంగాణలోని 30 నియోజకవర్గాల్లో పంచుతున్నారన్నారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన సీతక్క ములుగు నియోజకవర్గ ప్రజలతో పాటు తన సొంత ఊరికి చేసిది ఏమీలేదన్నారు. కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసేది సీతక్క కాదని, రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ అన్నారు. విప్లవ కారుడి బిడ్డనైన నాకు సీఎం కేసీఆర్ ఎమ్మెల్యే అభ్యర్థిగా మంచి అవకాశం ఇవ్వడాన్ని ఓర్వలేక ఢిల్లీ నుంచి తెలంగాణ ద్రోహులతో పాటు ఓటుకు నోటు దొంగ అయిన రేవంత్‌రెడ్డిని పిలిపించుకున్నదన్నారు. సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, సత్యవతిరాథోడ్, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డితో పాటు కార్పొరేషన్ చైర్మన్లు తెలంగాణలో పుట్టిన బిడ్డలన్నారు. ఢిల్లీ నాయకులకు గులాములుగా పనిచేస్తు న్న సీతక్కకు వారిని విమర్శించే నైతిక హక్కు లేదన్నారు. గిరిజనులు, గిరిజనేతలకు పోడు పట్టాలు అందే బా ధ్యత తాను తీసుకుంటానని నాగజ్యోతి తెలిపారు.సీతక్క తన సొంత గ్రామమైన జగ్గన్నపేటను అభివృద్ధి చేయలేదని, తానుఎమ్మెల్యేగా గెలుపొందిన అనంతరం తాను పుట్టి పెరిగిన కన్నెపల్లిలా జగ్గన్నపేటను చూసుకుంటానని నాగజ్యోతి అన్నారు. ప్రజలకు ఏ కష్టం వచ్చిన తాను అండగా ఉంటానని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి అడ్డుగోడలా ఉన్న సీతక్కను ఓడించాలని, నిరుపేద గిరిజన బిడ్డనైన తనను నిండు మనస్సుతో ఆశీర్వదించాలని ప్రజలను కోరారు.

### కాంగ్రెస్‌ను నమ్మొద్దు : రెడ్కో చైర్మన్ సతీశ్‌రెడ్డి

24గంటల కరెంట్ కావాలో.. 3గంటల కరెంట్ కావాలో..? ఇంటింటికీ రూ.5లక్షల బీమా కావాలో.. లేక ఇబ్బందులు పెట్టే కాంగ్రెస్ కావాలో ప్రజ లు ఆలోచించుకోవాలని రెడ్కో చైర్మన్, మండల ఎన్నికల ఇన్‌చార్జి సతీశ్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మొద్దని, ప్రజల యోగక్షేమాలను చూసే గొప్ప నాయకుడు సీఎం కేసీఆర్ వెంట నడువాలని కోరారు. నాగజ్యోతిని భారీమెజార్టీతో గెలిపించేందుకు కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ప్రచారం లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాదం ప్రవీణ్, పట్టణ అధ్యక్షుడు చెన్న విజయ్, పత్తిపల్లి ఎంపీటీసీ నూనవత్ మహేష్‌నాయక్, ఉపసర్పంచ్ వెంగల్‌రావు, నాయకులు వేములపల్లి భిక్షపతి, సత్యనారాయణరావు, సానికొమ్ము ఆదిరెడ్డి, రమేశ్‌రెడ్డి, రఘు, నగేశ్ పాల్గొన్నారు.

### ప్రహ్లాద్‌ది స్వార్థ రాజకీయం

**చందూలాల్ తనయుడు అజ్మీరా ధరమ్‌సింగ్**

సీఎం కేసీఆర్ తన తండ్రి అజ్మీరా చందూలాల్‌కు ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చి గెలిచిన అనంతరం మంత్రి పదవి ఇచ్చాడని మాజీ మంత్రి, దివంగత నేత చందూలాల్ తనయుడు అజ్మీరా ధరమ్‌సింగ్ అన్నారు. తన తండ్రి చనిపోయే వరకు బీఆర్ఎస్ జెండా కింద ఉంటే తన సోదరుడు అజ్మీరా ప్రహ్లాద్ స్వార్థ రాజకీయాల కోసం బీజేపీలో చేరి పార్టీని చీల్చాలని చూస్తున్నాడని అన్నారు. తన తండ్రి అడుగులు జాడలో నడిచేందుకు తాను బీఆర్ఎస్‌లోనే ఉండి నాగజ్యోతి గెలుపునకు కృషి చేస్తున్నానన్నారు.

# బాలలు లక్ష్యాలను సాధించాలి

**కలెక్టర్ కే.శశాంక**

మహబూబాబాద్, నవంబర్ 14 : బాలలు ఆరోగ్యంగా ఉంటేనే ఉన్నత లక్ష్యాలను సాధించగలరని కలెక్టర్ కే శశాంక అన్నారు. మంగళవారం బాలసదనంలో మహిళ, శిశు సంక్షేమ శాఖ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం, జిల్లా మహిళా సాధికారిత కేంద్రం సంయుక్తంగా నిర్వహించిన బాలికల దినోత్సవం కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. బాలికలు సరైన పోషకాహారం తీసుకోవాలని సూచించారు. జిల్లాలో బాలుర కోసం చిల్డ్రన్స్ హోమ్ అవసముందన్నారు. బాలికల బాలసదనంలో రక్షణ, సంరక్షణతోపాటు డ్రాయింగ్, డ్యాన్స్, ఆర్ట్ వంటి కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. అనంతరం బాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీల్లో విజేతలైన వారికి బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి వరలక్ష్మి, జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి అంబరీష, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ సుంకరనేని నాగవాణి, సభ్యులు డాక్టర్ డేవిడ్, బాల రక్షాభవన్ కో ఆర్డినేటర్ లక్ష్మి, సీడీపీవోలు డెబోరా, శిరీష, బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్‌లైన్ సిబ్బంది పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★Wanted Teachers to Teach Primary Social and 1 to 7, English. Cont: KIWI PUBLIC SCHOOL, Kareemabad. Cell: 9849795066. NTW-00

★Need an Accountant (1-2 years Experience) and Pharmacist (0-2years) for reputed Hospital in Hanamkonda. Cont: 7337222096. NTW-00

★రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122. NT-314452

వెంటనే కావలెను

★హోమ్ కేర్ ప్రోడక్ట్ (Home Care Products) మార్కెటింగ్ చేయుటకు మార్కెటింగ్ యువకులు కావలెను. సంప్రదించండి సెల్: 8341679680. NTW-315346

CHANGE OF NAME

★I, **VINOD KUMAR REDDY ALLAM** (Old Name), R/o. H.No. 1-1-218/A/1, Prashanth Nagar, Waddepally, Hanamkonda Mandal, Hanumakonda Dist.-506004, Hereby I declare that, I have changed My Name to **ALLAM VINOD REDDY** (New Name). NTW-317

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
అతి తక్కువ ఖర్చు
అత్యధిక ప్రచారం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

| HANAMKONDA | WARANAGAL |
| --- | --- |
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565